



మంథని గోదావరినది తీరంలో భక్తుల రద్దీ



సుల్తానాబాద్ గుడిమిట్టపల్లి శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు



గోదావరిఖని నది వద్ద శివుని విగ్రహానికి భక్తుల పూజలు

హరహర మహాదేవ

- శివనామస్మరణలతో మార్మోగిన శైవక్షేత్రాలు
- గోదావరి స్నానాలు ఆచరించిన భక్తులు
- ఉపవాసం, జాగారం పూజలు
- పలు ఆలయాల్లో శివ కల్యాణాలు





ఓం నమః శివాయ... హర హర మహదేవ నామస్మరణతో శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. బుధవారం మహాశివరాత్రి పురస్కరించుకుని ఉదయం నుంచే స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులుదీరారు. గోదావరి నదీ స్నానాలు ఆచరించారు. జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జునస్వామి, మంథని, గోదావరిఖని, పెద్దపల్లి, సుల్తానాబాద్ తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లో రద్దీ నెలకొంది. పలు ఆలయాల్లో శివ కల్యాణాలను నిర్వహించారు. భక్తులు కల్యాణాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి ఉపవాసం ఉండి సాయంత్రం ప్రత్యేక దీపం వెలిగించారు. రాత్రంతా జాగారం చేశారు. ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

8



నాగలింగేశ్వర ఆలయంలో కల్యాణం



మంథని గౌతమేశ్వరాలయంలో భక్తుల పూజలు



ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో సీపీ శ్రీనివాస్, డీసీపీ పూజలు



పెద్దపల్లి శివాలయంలో ఎంపీ వంశీకృష్ణ



ఖని కోదండ రామాలయం ఆవరణలో పార్వతీ రాజరాజేశ్వరస్వామి కల్యాణం



పట్టువస్త్రాలు తీసుకొస్తున్న కోలేటి దామోదర్

నేడే ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- పట్టణాలు, మండల కేంద్రాల్లోనే పోలింగ్ కేంద్రాలు
- బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ సామగ్రితో కేంద్రాలకు తరలిన సిబ్బంది
- జిల్లాలో పట్టభద్రులకు 36, ఉపాధ్యాయులకు 14 కేంద్రాలు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. పోలింగ్ నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. పోలింగ్ కేంద్రాలన్నీ పట్టణాలు, మండల కేంద్రాల్లోనే ఏర్పాటు చేశారు.

పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి బుధవారం పోలింగ్ అధికారులు, సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రితో వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, పోలింగ్ ఆరంభమయ్యే అర గంట ముందు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ఏదేని గుర్తింపు కార్డులతో వచ్చిన ఓటర్లను మాత్రమే ఓటింగ్‌కు అనుమతిం చాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 56 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 15 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు తక్కువ మంది ఉన్న చోట ఒకే రూములో రెండు కంపార్ట్‌మెంట్లు వేర్వేరుగా ఏర్పాటు చేశారు. పట్టణాల్లో రెండు వేర్వేరుగా బూత్‌లను ఏర్పాటు చేశారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రెండు ఓట్లు కలిగిన వారికి పట్టభద్రులకు ఓటు వేసినప్పుడు చూపుడు వేలిపై, ఆ తర్వాత ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఓటు వేసినప్పుడు మధ్య వేలికి సిరా చుక్క పెట్టనున్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పకడ్బందీగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్కులను పెద్దపల్లికి అక్కడి నుంచి కరీంనగర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు తరలించనున్నారు. మార్చి 3వ తేదీన కౌంటింగ్ చేపట్టనున్నారు.

● జిల్లా ఓటర్లు...

పెద్దపల్లి జిల్లాలో పట్టభద్రులు 31,037 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 19,008 మంది, మహిళలు 12,028 మంది, ఇతరులు ఒకరు ఉన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 13,974 మంది, మంథని నియోజకవర్గంలో 5,020 మంది, రామగుండం నియోజక వర్గంలో 9,973 మంది, ధర్మపురి నియోజకవర్గం పరిధిలోని ధర్మారం మండలంలో 2,070 మంది ఓటర్లు ఉన్నారు. పట్టభద్రులకు సంబంధించి 36 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఉపాధ్యాయ ఓటర్లు 1,111 ఉండగా, పురుషులు 647 మంది, మహిళలు 464 మంది ఉన్నారు.

● గెలుపుపై ఎవరి ధీమా వారిదే..

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌పై అభ్యర్థులు తమకే ఎక్కువ మంది ఓటర్ల మద్దతు ఉంటుందనే ధీమాలో ఎవరికి వారు ఉన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 56 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నప్పటికీ ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, బీఎస్పీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్‌ల మధ్య పోటీ నెలకొన్నది. ఆ తర్వాత ఏఐఎఫ్‌బీ పార్టీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్, స్వతంత్ర అభ్యర్థులు యాదగిరి శేఖర్ రావు, మహ్మద్ ముస్తాక్ అలీ, డాక్టర్ బండారి రాజ్‌కుమార్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఓటర్లు ఎవరి వైపు మొగ్గు చూపుతారో తెలియని పరిస్థితి నెలకొన్నది. ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లతో ఫలితం తేలక పోవచ్చని, రెండవ ప్రాధాన్యత ఓట్లతో తేలే అవకాశాలు కనబడుతున్నాయి. ప్రధాన పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు అన్ని పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ ఏజెంట్లను నియమిస్తున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 15 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ప్రధానంగా వంగ మహేందర్ రెడ్డి, మల్క కొమురయ్య, రఘోత్తమ్ రెడ్డి, అశోక్ కుమార్‌లు ముమ్మరంగా ప్రచారం చేశారు. వీరి మధ్యనే ప్రధానంగా పోటీ ఉనట్లు కనబడింది. ఓటర్లు ఎవరిని శాసన మండలికి పంపిస్తారో వేచి చూడాలి.



పోలింగ్ సామగ్రితో తరలుతున్న సిబ్బంది





పెద్దపల్లి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష, కాల్వశ్రీరాంపూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ వేణు



విద్యుత్ దీపాల వెలుగుల్లో వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం

మహాశివరాత్రి పుణ్య స్నానాలకు

ఎల్లంపల్లి నీరు

- ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చొరవతో నీటి విడుదల
- 600క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల



పుష్కరఘాట్ వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

కోల్‌సిటీ, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): గోదావరినదిలో నీరు లేక మహా శివరాత్రి పుణ్య స్నానాలకు భక్తులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చొరవతో ప్రభుత్వం ఎల్లంపల్లి నీటిని దిగువ గోదావరిలోకి వదిలింది. గోదావరినదిలో నీరు లేని పరిస్థితిపై ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంగళ వారం రాత్రి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి సుమారు 600క్యూసెక్కుల నీటిని గోదావరి నదిలోకి వదిలారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటి అవసరాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, మిషన్ భగీరథ, ఎన్‌టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్ తదితర పరిశ్రమలకు సరఫరా చేస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున వరకు నీరు రామగుండం, గోదావరిఖని, జనగామ తీరాలకు చేరింది. దీంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. సమ్మక్క - సారలమ్మ జాతర పుష్కర ఘాట్ నుంచి లోనికి వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు పుష్కర ఘాట్ వద్ద శివునికి పూజలు నిర్వహించారు. సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీ, రామగుండం నగరపాలక సంస్థ భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేసింది. జనగామ శివారులోని పుష్కరఘాట్ లో పుణ్య స్నానాలు ఆచరించారు. ఎల్లంపల్లి నీటిని వదలడంతో శుభ్రమైన నీటి ప్రవాహం గోదావరిలో ఉన్నట్టు భక్తులు పేర్కొన్నారు. సుమారు లక్ష మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారని అధికారులు పేర్కొంటున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంతోపాటు కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి, సుల్తానాబాద్, కమాన్‌పూర్, మంచిర్యాల జిల్లా జైపూర్, మందమర్రి, శ్రీరాంపూర్ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చారు.

భక్తుల సౌలభ్యం కోసం నీటిని విడుదల చేయించాం

మహాశివరాత్రి సందర్భంగా గోదావరినది పుణ్య స్నానాలకు వచ్చే భక్తుల సౌలభ్యం కోసం ఎల్లంపల్లి నుంచి నీటిని విడుదల చేయించినట్టు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. బుధవారం గోదావరి తీరంలోని పుష్కరఘాట్ వద్ద ఆయన భక్తులనుద్దేశించి మాట్లాడారు. రామగుండం నియోజకవర్గంలో మహాశివరాత్రి సందర్భంగా అన్నీ రకాల ఏర్పాట్లు చేశామని, గోదావరి పుణ్యస్నానాలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టామన్నారు. నీటి విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సదస్సుకు జిల్లా సైన్స్ అధికారి ఎంపిక



రవినందన్ రావు

పెద్దపల్లి కల్చరల్ , ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సదస్సుకు జిల్లా సైన్స్ అధికారి, కన్నాల ప్రభుత్వ పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బి. రవినందన్ రావు ఎంపికైనట్లు డీఈవో మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఎస్‌సీఈఆర్‌టీలో నిర్వహించే వైజ్ఞానిక సదస్సుకు హాజరుకావాలని డీఎస్‌వోకు ఆహ్వానం అందినట్లు తెలిపారు. సైన్స్ ఇన్ అవర్ వరల్డ్ ప్రధాన ఇతివృత్తంతో ఈ ఏడాది సదస్సు జరుగుతుండగా విజ్ఞాన శాస్త్ర విద్యలో ప్రమాణాలు పెంచేందుకు శాస్త్రీయ ప్రమాణాలు అనే ఉప అంశంలో డీఎస్‌వో తన పరిశోధనా పత్రంను సమర్పించనున్నారు. జిల్లాలో వరుసగా రెండేళ్ళపాటు నిర్వహించిన సంచార ప్రయోగశాల ద్వారా జరిగిన కృత్యాధార బోధనలోని పలు అంశాల ఆధారంగా రూపొందించినట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నత పాఠశాలల నుంచి స్కూల్ అసిస్టెంట్ ఒక్కరే సదస్సుకు ఎంపికయ్యారు. సమగ్ర శిక్ష సమన్వయకర్తలు పిఎం షేక్, సీహెచ్ మల్లేష్ గౌడ్, కవిత, హెచ్‌ఎం కమలాకర్ రావు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు అభినందనలు తెలిపారు. డీఎస్‌వో వెంట జిల్లా నుంచి కె జగదీశ్వర్‌రెడ్డి, రజిత, కృష్ణమోహనమూర్తి, దేవేందర్‌లు పాల్గొననున్నారు.

ఇసుక తరలించేందుకే

కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్ళు ఖాళీ

భక్తులను ఇబ్బందులకు గురి చేసిన ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



మాట్లాడుతున్న పుట్ట మధు

మంథని, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి సందర్భంగా గోదావరినదిలో పుణ్య స్నానాలు చేయటానికి వచ్చిన భక్తులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. బుధ వారం గోదావరినది తీరాన్ని పుట్ట మధు పరిశీ లించి భక్తులతో మాట్లా డారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇసుక తర లించేందుకే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్ళు ఆపడం లేదన్నారు. నీళ్ళు లేకుండా చేసి ఇసుక అమ్ముకొని డబ్బులు సంపాదించాలన్నదే వాళ్ళ ఉద్దేశమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావా లనే మేడిగడ్డ బ్యారేజీని నిర్వీర్యం చేస్తుందన్నారు. 14 నెలలుగా బ్యారేజీ పై దుష్ప్రచారం చేసి నీళ్ళు ఆపడం లేదన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో ఒక్క పిల్లర్ కుంగితే పైన ఉన్న అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలకు ఎలాంటి ఇబ్బందులు లేకున్నా కావా లనే నీళ్ళు ఆపడం లేదన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహించే మంథనిలో భక్తుల పుణ్య స్నానాలకు నీళ్ళు నిలపకపోవడం, ఏర్పాట్లు చేయకపోవడం విచారకరమన్నారు. తాను ఎమ్మె ల్యేగా ఉన్న సమయంలో గోదావరినదిలో నీళ్ళు లేకుంటే గుండారం రిజర్వాయర్ నుంచి నీళ్ళు తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. ప్రాజెక్టులో నీళ్ళు నిలపకుండా రైతులను, భక్తులను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నేత ఏగోళపు శంకర్‌గౌడ్ ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలకు

తరలిన సిబ్బంది



కరీంనగర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి సామగ్రితో వెళుతున్న సిబ్బంది

పోలింగ్ సామగ్రిని సరిచూసుకుంటూ..

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వంసిద్ధం చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సిబ్బంది ఎన్నికల సామగ్రిని తీసుకుని పోలింగ్ కేంద్రాలకు బుధవారం బయలుదేరారు. నియోజవర్గ పరిధిలోని 15 జిల్లాల్లో 773 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను కరీంనగర్‌లోని రిసెప్షన్ సెంటర్‌కు తరలిస్తారు.





సిరిసిల్లలో..



జగిత్యాలలో..



పెద్దపల్లిలో..







కరీంనగర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు వెళుతున్న సిబ్బంది, పెద్దపల్లి, సిరిసిల్లలో పోలింగ్ కేంద్రాల వివరాలను సరి చూసుకుంటున్న సిబ్బంది, కరీంనగర్‌లో పోలింగ్ సామగ్రితో మహిళా సిబ్బంది

ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటరీయల్, బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, సిబ్బందికి పలు ఆదేశాలు, సూచనలు చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్‌పై రూట్ ఆఫీసర్లతో చర్చించారు. బ్యాలెట్ బాక్సుల లాకింగ్ సిస్టమ్, సీలింగ్‌పై అవగాహన కల్పించారు. పోలింగ్ మెటీరియల్‌ను సరిచూసుకోవాలని, ఎక్కడా పొరపాట్లు జరగకుండా పోలింగ్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలోని 71,545 మంది పట్టభద్రుల ఓటర్లు, 4,305 మంది టీచర్లు ఓటర్లు ఉన్నారని అన్నారు. వీరి కోసం జిల్లాలో 103 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, కరీంనగర్ రెవెన్యూ డివి జన్‌లో 69 గ్రాడ్యుయేట్, 12టీచర్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజన్‌లో 16 గ్రాడ్యుయేట్, 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. గురువారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓటు హక్కు కలిగిన వారు ఓటరు గుర్తింపు కార్డుతోపాటు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 రకాల గుర్తింపుకార్డుల్లో ఏదో ఒకదానినిచూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

పుస్తెల తాడు చోరీ

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట గ్రామానికి చెందిన పసుల మంజుల అనే రాజన్న భక్తురాలి మెడలో నుంచి అగంతకులు పుస్తెలతాడు లాక్కెళ్లారు. మహాశివరాత్రి సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి కాలినడకన చంద్రంపేట నుంచి వెళుతున్న మంజుల అనే భక్తురాలిని ద్విచక్రవాహనంపై వెంబడించిన ఇద్దరు అగంతకులు అగ్రహారం సమీపంలోని గుర్రవానిపల్లె వద్ద అటకాయించి ఆమె మెడలోనుంచి 3తులాల పుస్తెల తాడును లాక్కెళ్లారని బాధితురాలు పేర్కొంది. సమాచారం అందుకున్న పోలీసులు సిరిసిల్ల, వేములవాడ పట్టణాల మధ్య అగంతకుల కోసం గాలింపులు చేపట్టారు. సీసీ పుటేజీల ఆధారంగా అగంతకులను గుర్తించేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

విద్యార్థి ఆత్మహత్య

● చిన్నమెట్‌పల్లిలో పండుగపూట విషాదం



సంజయ్ (ఫైల్)

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): పండగపూట మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో విషాదం నింపింది. పరీక్షల్లో ఫెయిల్ అవుతాననే అనుమానంతో బుధవారం ఓవిద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మోతూరి వెంకటేష్-లత దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. రెండో కుమారుడైన సంజయ్(19) కల్లూర్ మోడల్‌స్కూల్‌లో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. తండ్రి వెంకటేష్ ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లాడు. లత తన కుమారులతో చిన్నమెట్‌పల్లిలో నివాసం ఉంటోంది. సంజయ్ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఫెల్ అయినట్లు తెలిపారు. ఈ విషయంలో సంజయ్ మనోవేదనకు గురయ్యేవాడు. శివరాత్రి రోజు తల్లి రాయికల్ మండలంలో జరిగే వేడుకల్లో పాల్గొనడానికి వెళ్లగా సంజయ్ ఇంటి వద్ద ఒక్కడే ఉన్నాడు. సాయంత్రం లత ఇంటికి చేరుకుని చూడగా సంజయ్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెంది కనిపించాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు. సంజయ్ తల్లి లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సంజయ్ మృతితో పండగపూట గ్రామంలో విషాదం నెలకొంది.

తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడి మృతి



ధర్మయ్య గౌడ్(ఫైల్)

గన్నేరువరం, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగపల్లి గ్రామంలో తాటి చెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడు మృతి చెందడంతో పండగపూట గ్రామంలో విషాదం నెలకొంది. ఎస్ఐ తాండ్ర నరేష్ కథనం ప్రకారం.. జంగపల్లి గ్రామానికి చెందిన ముత్యం ధర్మయ్యగౌడ్(59) వృత్తిరిత్యా గీత కార్మికుడు. రోజువారీ లాగే బుధవారం కల్లు గీసేందుకు తాటిచెట్టును ఎక్కి ప్రమాదవశాత్తు మోకుజారి కిందపడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం జిల్లాఆసుపత్రికి తరలించారు.

గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): సిరిసిల్లపట్టణం చంద్రంపేటలోని రాఘవేంద్ర రైస్‌మిల్ వెనుకాలగల స్థలంలో బుధవారం 35 సంవత్సరాల గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉన్నాడు. స్థానికులు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు ఎరుపు రంగు టీషర్టు, బ్లూరంగు జీన్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని మార్చురీగదికి తరలించి భద్రపరిచారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్‌సీఐ కె కృష్ణ తెలిపారు.

ఐదుగురిపై పిచ్చికుక్క దాడి

చందుర్తి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : పిచ్చికుక్క స్వైరవిహారం చేసి ఐదుగురిపై దాడిచేసిన సంఘటన మండలకేంద్రంలో బుధవారం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పవన్ సాయి, రోషన్, దీక్షిత అనే చిన్నారులతో పాటు దాసరి అమృత, ఎడ్ల సత్తయ్యలపై పిచ్చికుక్క దాడిచేసి గాయపరిచింది. బాధితులను చికిత్స నిమిత్తం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): పెగడపల్లి శివారులో బుధవారం పేకాట శిబిరంపై ఎస్ఐ వెంకటేష్ దాడి చేశారు. ఇద్దరు పట్టుబడగా ఐదుగురు పారిపోయినట్లు ఎస్సై తెలిపారు. వారి నుంచి రూ.30,240, మూడు సెల్ ఫోన్లు, ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ ఆఫీసులో కేబుల్స్, బ్యాటరీల చోరీ

సుల్తానాబాద్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో చోరీ జరిగింది. ఆవరణలో ఉన్న వైర్ల బండల్స్, బ్యాటరీలు గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు కార్యాలయ బాధ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారించారు. బీఎస్ఎన్ఎల్ కార్యాలయం బాధ్యులు ఫిర్యాదు చేశారు. వైర్ల బెండిల్స్ అరవైవేల రూపాయల విలువ ఉంటుందని, బ్యాటరీలు ఇరవైవేల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు చేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక ఫిబ్రవరి 26: మండలంలోని కనపర్తి గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నా ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీసుస్టేషన్ తరలించారు. కోర్కల్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కొలిపాక శ్రీధర్ సుద్దాల దేవడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

హోరాహోరీగా ఎడ్లబండ్ల పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న జగిత్యాల ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్‌జడ్జి ఎస్ నారాయణ

గొల్లపల్లి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పురస్కరించుకుని గొల్లపల్లి మండలం రాపల్లె గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు బుధవారం హోరాహోరీగా సాగాయి. పోటీలను జగిత్యాల ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జ్ ఎస్ నారాయణ జెండా ఊపి ప్రారంభించారు. వివిధప్రాంతాల నుంచి వచ్చిన 17ఎడ్లబండ్లు పాల్గొన్నాయి. మంచిర్యాల జిల్లాకు చెందిన దెబ్బేట సాయివెంకటి ప్రథమ విజేతగానిలిచి దాత శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయకమిటీ అందించిన పావుతులం బంగారం కైవసం చేసుకున్నాడు. రెండో విజేతగా మండలంలోని వెన్గుమట్ల గ్రామానికి చెందిన నేరెళ్ల నరేష్ గౌడ్ నిలిచి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ అందిం చిన 10తులాల వెండి గెలుచుకున్నాడు. తృతీయ బహుమతిగా గ్రామ తాజామాజీ సర్పంచ్ నల్ల శ్యామ్-రాజమణి దంపతులు అందించిన 5 తులాల వెండిని ఎండపెల్లి మండలం చర్లపెల్లి గ్రామానికి చెందిన మాదాసు వెంకట శివ గెలుచుకున్నాడు. అనంతరం ఆలయ ప్రాంగణంలో విజేతలకు బహుమతులను ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు మారంపల్లి బాబు, నల్ల శ్యామ్, కొక్కుల భూమ య్య, గంద్ర సత్యంరావు, నాయకులు సత్యానారాయణ గౌడ్, మల్లయ్య, శ్రీనివాస్, రాములు, వినోద్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో భక్తుడిని కాపాడిన ఎస్సై



భక్తుడికి సీపీఆర్ చేస్తున్న ఎస్సై రమేష్

ఓదెల, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): శివరాత్రి వేడుకలకు వచ్చిన భక్తుడు ఆకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలడంతో వెంటనే పొత్కపల్లి ఎస్ఐ స్పందించి సీపీఆర్ చేసి కాపాడాడు. ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో బుధవారం శివరాత్రి వేడుకలకు వీణవంక మండలం చల్లూర్ గ్రామంనుంచి వాహనంలో భక్తులు హాజరయ్యారు. పూజలు, దర్శనం పూర్తి కాగా మరొకొద్ది సమయంలో తిరుగు ప్రయాణంలో ఉండగా చల్లూర్‌కు చెందిన ఓర్సు శ్రీనివాస్ గుండెపోటుతో కుప్పకూలాడు. అక్కడే బందోబస్తు విధుల్లో ఉన్న పొత్కపల్లి ఎస్ఐ దికొండ రమేష్ వెంటనే సీపీఆర్ చేసి రక్షించాడు. అనంతరం ప్రాథమిక చికిత్స చేసి అస్వస్థతకు గురైన శ్రీనివాస్‌ను ఆసుపత్రికి తరలించారు.

ఎండుతున్న పంటపొలాలు

● అడుగంటిన భూగర్భ జలాలు ● ఎడారిని తలపిస్తున్న వాగులు ● జీవాలకు మేతగా వరిపొలాలు



సిరిసిల్ల: పెద్దూర్‌లో వరిపంటను మేస్తున్న గొర్రెలు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలంలోని పలుగ్రామాల్లో పచ్చని పొలాలు నీరులేక నెర్రెలు వారుతున్నాయి. యాసంగికి ఎంతో సంతోషంగా రైతులు వరి, మొక్కజొన్న పంటలను సాగుచేశారు. కానీ వేసవికాలం కూడా రానే లేదు.. అప్పుడేపొలాలు బీటలు వారుతున్నాయి. సాగు నీరు అందక పచ్చని పొలాలు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోయి బావులు బోరుమంటున్నాయని సాగు నీరందించాలని అధికారులను రైతులు వేడుకుంటున్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని మొతె, ఇరుకుళ్ల, మానేరు వాగుల్లో నీరులేకపోవడంతో పొలాలకునీరు అందడం లేదు. వాగుల్లోని వ్యవసాయ బావులు అడుగంటి పోతున్నాయి. ఎల్లంపల్లి, లోయర్ మానేరుడ్యాం, కొత్తపల్లి చెరువు, నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి నీటి విడుదల చేయడం లేదు. దీంతో పొలాలు ఎండిపోగా రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కరీంనగర్ మండలంలోని ఇరుకుల్ల, మొగ్దుంపూర్, నగునూర్, ఎలబోతారం, గోపాల్‌పూర్, దుర్శేడ్, నల్లగుంటపల్లి, మందులపల్లి గ్రామాల్లో సాగునీరుకు తీవ్రంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పొట్ట దశకు చేరిన సమయంలో నీటి విడుదల లేకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఎస్సారెస్పీ నీరు కూడా సరిగా రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోతె, ఇరుకుల్ల, మానేరు వాగు పూర్తిఎడారిగా మారడంతో పక్కనే బోరుబావుల్లో కూడా నీరులేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పలువురు రైతులకు చెందిన దాదాపు 100ఎకరాలకు పైబడి పంటలు ఎండిపోయాయి. వరి, మొక్కజొన్నపంటలు నీరందక ఎండిపోతున్నాయి. వెంటనే మోతె వాగులోకి నీరు విడుదలచేస్తే ఇరుకుల్ల, మానేరువాగు నీరుచేరి భూగర్భజలాలు పెరగడంతోపాటు బావుల్లో నీటిమట్టం పెరిగి పంటలను రక్షించుకోవచ్చని లేకుంటే పూర్తిగా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి సాగునీటి సమస్యలు తీర్చాలని ఆయాగ్రామాల రైతులు కోరుతున్నారు.



కరీంనగర్ రూరల్ : మందలపల్లిలో నీరు లేక ఎండిన మొక్క జొన్న పంట

రామడుగు: ఓవైపు మండలంలో వరద కాలువ.. గ్రావిటికెనాల్.. మరోవైపు ఎల్లంపల్లి పైపులైన్ ఉన్నప్పటికీ పంటలకు చుక్కనీరు అందడంలేదు. మండలంలోని షానగర్, కోరటపల్లి, మోతె గ్రామాల్లో సాగు నీరు అందక 200ఎకరాల్లో పొట్ట దశకు చేరుకున్న పంటలు ఎండిపోయే పరిస్థితిఏర్పడింది. మరో రెండు మూడు రోజులు పరిస్థితిఇలాగే కొనసాగితే పెద్దసంఖ్యలో పంటలు ఎండిపోయేపరిస్థితి ఏర్పడు తుందని రైతులుగగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి యుద్ధప్రతిపాదికన ఎల్లంపల్లి పైపులైన్ ద్వారా రిజర్వాయర్‌లోనికి నీటిని వదిలి అక్కడనుంచి నేరుగా మోతెవాగుకు నీటిని అందిస్తే తప్ప పంటలు తడిసే అవకాశంలేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గొర్రెలకు మేతగా మారిన వరి పంట..

సిరిసిల్ల రూరల్: సిరిసిల్లలో నీళ్లలేక ఎండిపోయిన వరిపంటలు గొర్రెలకు మేతగా మారిపోతున్నాయి. మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని కాలువల్లోకి వదలకపోవడంతో సిరిసిల్ల అర్బన్ పరిధి పెద్దూర్ గ్రామంలోని వ్యవసాయ బావుల్లో నీరులేక వరి పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు పశువులు, గొర్రెలకు మేతగా వదిలేశారు. పెద్దూర్ గ్రామ శివారులోని ఎద్దుగుట్ట ప్రాంతంలో ఉన్న కాసారం నర్సయ్యకు చెందిన రెండు ఎకరాలను గ్రామానికి చెందిన సలేంద్రి మల్లయ్య అనే రైతు కౌలు తీసుకుని వరి పంటను సాగు చేశాడు. పంట చేతికొచ్చే సమయంలో నీళ్ల లేకపోవడంతో గొర్రెలకు మేతగా వదిలేశారు. గ్రామానికి చెందిన తమ్మెట జీవన్‌కు చెందిన రెండు ఎకరాలు, సలేంద్రి మల్లయ్యకు చెందిన మూడు ఎకరాలు, గుర్రం నర్సయ్యకు చెందిన రెండు ఎకరాలు సైతం గొర్రెలకు మేతగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మల్కపేట రిజ్వాయర్ నుంచి నీటిని చెరువుల్లోకి నింపి ఎండిపోతున్న పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.







కరీంనగర్ రూరల్ : చామనపల్లి, ఇరుకుల్ల, మొగ్దుంపూర్‌లో ఎండిపోయి బీటలు వారిన వరి, మొక్కజొన్న చేలు



రామడుగు మండలంలో ఎండుతున్న పొలంలో దిగాలుగా కూర్చొని ఆవేధన వ్యక్తం చేస్తున్న రైతు


వేములవాడ ఆలయం ఎదుట భక్తుల రద్దీ


విద్యుద్దీపాల వెలుగులో వేములవాడ రాజన్న క్షేత్రం

శంభో శంకరా..

- భక్తజన సంద్రంగా వేములవాడ క్షేత్రం
- శివనామ స్మరణతో మారుమోగిన రాజన్న ఆలయం


వేములవాడలో స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్


ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూజలు


ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి నుంచి గోదావరి జలాలు తీసుకెళ్తున్న భక్తులు


రాజన్న ఆలయ ఆవరణలో జాగరణ దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


మహాలింగార్చన కార్యక్రమంలో పాల్గొన్న అనువంశిక అర్చకులు


కరీంనగర్‌లో శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు


దుబ్బరాజన్న క్షేత్రంలో కోడె మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

వేములవాడ కల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ క్షేత్రం బుధవారం శివనామస్మరణతో మారుమోగింది. స్వామివారిని దర్శించుకుని అభిషేకం చేసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. వేములవాడ ఆలయంతోపాటు, పట్టణ వీధులు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మంగళవారం రాత్రి 11 గంటల నుంచి స్థానికులు పెద్ద సంఖ్యలో స్వామి వారి దర్శనానికి క్యూలైన్‌లో నిల్చున్నారు. తెల్లవారు జామున మూడు గంటల వరకు భక్తులకు దర్శనం కాకపోవడంతో భక్తులు పోలీసుల తీరుపైన అసహనం వ్యక్తం చేస్తూ పోలీసులు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి భక్తులకు నచ్చజెపి క్యూలైన్ త్వరగా కదిలేలా చర్యలు తీసుకున్నారు. ఉదయం స్వామి వారి ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు లఘుదర్శనం అమలు చేశారు.

ఏర్పాట్ల పరిశీలన

భక్తులకు ఇబ్బందులు తలేత్తకుండా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్, ఈవో వినోద్‌రెడ్డి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భక్తుల క్యూలైన్‌లు, ధర్మగుండం, ఆలయ పరిసరాలను పరిశీలించారు. కలెక్టర్, ఎస్పీ క్యూ లైన్లను క్రమబద్ధీకరించి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న శివస్వాముల శోభాయాత్ర...

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దీక్ష తీసుకున్న శివస్వాములు పంచామృతాలతో నిర్వహించిన శోభాయాత్ర ఆకట్టుకుంది. పంచామృతాలను నెత్తిన పెట్టుకుని ఒగ్గుడోలు చప్పుళ్ల మధ్యం, డీజే సౌండ్స్ మధ్య రాజన్న పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. శివస్వాములకు మహిళలు మంగళహారతలుతో స్వాగతం పలికారు. నాలుగు గం టల నుంచి ఐదు గంటల వరకు శివస్వాములకు కేటాయించిన స వ ు య ు ం లో రాజన్న అభిషేక పూజలో పాల్గొని రాత్రి మాలవిరమణ చేశారు.

అలరించిన కళాకారుల నృత్యప్రదర్శన..

శివర్చాన వేదిక నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాజన్న ఆలయ గుడి చెరువలోని పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేసిన శివార్చన వేదికలో కళాకారులు తమ కళను ప్రదర్శించి భక్తులను ఆకట్టుకున్నారు.

ఆలయ ప్రధాన ద్వారానికి తాళం..

వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ప్రధాన ద్వారానికి పోలీసులు తాళాలు వేయడంతో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ఎవరు లోనికి, వెలుపలికి వెళ్లకుండా తాళం వేయడంతో ఆరుబయటనే భక్తులు నిరీక్షించాల్సి వచ్చింది. దీంతో పోలీసులు, ఆలయాధికారులు, రాష్ట్ర ప్రభుత్వ తీరుపై భక్తులు మండిప డారు. విషయాన్ని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించి వెంటనే ప్రధాన ద్వారా తాళాన్ని తొలగించి భక్తులను లోనికి అనుమతించారు. ఆలయంలోని ఉత్సవ కమిటీ సభ్యులను పోలీసులు అడుగడుగున అడ్డుకోవడంతో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పలువురు పోలీసుల తీరుపై అసహనాన్ని వ్యక్తపరుస్తూ తిరిగివెళ్లిపోయినట్లు తెలిసింది.

భక్తి, శ్రద్ధలతో జాగరణ

రాజన్న ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఉపవాసం ఉండి జాగరణ దీపాలను వెలిగించి రాత్రంత పరమశివుడిని ఆరాధిస్తూ జాగరణ చేశారు. పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేసిన స్థలాల్లో పండ్లు, దుంపలు, మక్కసత్తు, గోగిపువ్వులతో అలంకరించి జాగరణ దీపాలు వెలిగించారు. రాత్రంత మెళకువతో జాగరణ చేసి తెల్లవారు జామున వేకువనే ఉపవాస దీక్ష విరమించనున్నట్లు భక్తులు తెలిపారు.

విద్యుత్ కాంతుల్లో రాజన్న ఆలయం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయం విద్యుత్ దీపాలతో వెలుగులు చిమ్ముతూ భక్తులను కనువిందు చేసింది. రాజన్న ఆలయ ప్రధాన గోపురాలతో పాటుగా ఆలయ ప్రహరీకి మిరుమిట్లు గొలిపే విద్యుత్‌దీపాలు, ఆలయ గుడి చెరువులోని పార్కింగ్ స్థలంలో పలు రకాల విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడంతో రాజన్న ఆలయంతో పాటుగా అనుబంధ ఆలయాలు కాంతులీనుతూ కనిపించాయి.

వైభవంగా మహాలింగార్చన

రాజన్న ఆలయంలో మహా లింగార్చన కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. మహా శివరాత్రిని పురష్కరించుకుని 128 మం ది అనువంశీక బ్రహ్మణ కుటుంబాలు మహా లింగార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చరనల మధ్య లింగాకృతిలో దీపాలను వెలిగించారు. రాత్రి 12 గంటల సమయంలో ఆలయ అర్చకులు స్వామి వారికి లింగోద్భవాన్ని నిర్వహించారు. బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.


వేములవాడలో భక్తుల క్యూ

మహిమగల దేవుడు వేములవాడ రాజన్న..

కేంద్ర మంత్రి బండి సంజయ్

వేములవాడ: వేములవాడ రాజరాజేశ్వరస్వామి మహి మగల దేవుడని, రాజన్న క్షేత్రం ఎంతో శక్తివంత మైనదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజ య్‌కుమార్ అన్నారు. మహా శివరాత్రి సం దర్భంగా బుధవారం ఆయన వేములవాడ రాజ రాజేశ్వరస్వామిని దర్శిం చుకుని పట్టు వస్త్రాలు సమర్పిం చారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ సైతం వేములవాడ రాజన్నను దర్శించుకున్నారన్నారు. మోదీ వేములవాడ రాజన్నను దర్శించుకున్నప్పటి నుంచి దేశవ్యాప్తంగా భక్తులు వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్లాలని అనుకుంటున్నారని తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా వేములవాడలో ఏర్పాట్లు చాలా బాగున్నాయని ప్రశంసించారు. బీజేపీ సీనియర్ నాయకుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు రెడ్డవేని గోపి, సెస్ మాజీ అధ్యక్షుడు అల్లాడి రమేష్, పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, బండ మల్లేశం, గోపు బాలరాజు ఆయన వెంట ఉన్నారు.


◄ ఓదెల ఆలయంలో అభిషేకం చేస్తున్న పెద్దపల్లి జిల్లా న్యాయాధికారి మంజుల


వేములవాడలో కళాకారుడి ప్రదర్శన

దుబ్బరాజన్న క్షేత్రంలో..

సారంగాపూర్: జగిత్యాల జిలా దుబ్బ రాజన్న ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు స్వామి వారి ధర్శనం కోసం క్యూ లైన్‌లో బారులు తీరారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. రాజన్న క్షేత్రం భక్త జనసందోహం తో కిటకిటలాడింది.

భక్త జన సంద్రంగా కోటిలింగాల

వెల్గటూర్: మహాశివరాత్రి సందర్భంగా బుధవారం కోటిలింగాల పార్వతీ కోటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిట లాడింది. భక్తులు వేలాదిగా తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు క్యూలైన్ల ద్వారా వెళ్లి స్వామి వారికి అర్చన, అభిషేకా దులు నిర్వహించారు. ఆలయ ఈవో కాంతారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

శివనామస్మరణతో మారుమోగిన క్షేత్రాలు

ఓదెల: ఓదెల మండల కేంద్రంలోని భ్రమ రాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయంలో పెద్దపల్లి సివిల్ కోర్టు జూనియర్ జడ్జి మంజుల, అడిషనల్ కలెక్టర్ వేణు, ఏసీపీ గజ్జి కృష్ణతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలం తో పాటు హైదరాబాద్, సిద్దిపేట, మంచిర్యాలకు చెందిన భక్తులు ఓదెల మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. జాగారం చేసే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, లింగోద్భవ కాలంలో గర్భగుడిలో శేషాలింగేశ్వరునికి బిల్వపత్రి సమర్పించారు. భక్తుల కాలక్షేపం కోసం గానలహరి, భజన మండలి కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఈవో సదయ్య, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.






స్వామివారి దర్శనానికి వస్తున్న శివ స్వాములు


కోటిలింగాల ఆలయం వద్ద గోదావరిలో భక్తుల స్నానాలు


భక్తులతో నిండిపోయిన వేములవాడ జాతర గ్రౌండ్

హరహర మహాదేవ శంభో శంకర



ఖని గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసి వస్తున్న భక్తులు

పెద్దపల్లికల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మహా శివరాత్రి వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలో మడ్ల రామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొన్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. రైల్వేస్టేషన్ రోడ్డు హన్‌మాన్ ఆలయంలో ఉదయం నుంచే బారులు బారులు దీరి శివుని దర్శనం చేసుకున్నారు. రాగినేడు బాగలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శివపార్వతుల కల్యాణం ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మచే నిర్వహించారు. గౌరెడ్డిపేట జీలుగుల మల్లికార్జునస్వామి, ముత్తారం దర్మాబాద్ ముక్తేశ్వర స్వామి ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు.

పెద్దపల్లి రూరల్: మండలంలోని పాలితం, రాగినేడు, కొత్తపల్లి, పెద్దకల్వల, కనగర్తి, ముత్తారం, గౌరెడ్డిపేట గ్రామాలతో పాటు పలు ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. రాగినేడులోని స్వయంభూ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ స్వామి కల్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మాజీ ఎంపీపీ సునిత-రాజేందర్‌లు దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ చైర్మన్ పోతు రాజుల భూమయ్య, ఉత్సవ నిర్వాహకులు గుమ్మడి విజయ్, భక్తులు పాల్గొన్నారు. పాలితం రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శివ కల్యాణం నిర్వహించారు. ముత్తారంలోని ముక్తేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

కోల్‌సిటీటౌన్/కళ్యాణ్‌నగర్: పారిశ్రామిక ప్రాంతంలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజామున 3గంటల నుంచి శివాలయాల్లో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు ప్రారంభమయ్యాయి. కోదండ రామాలయంలోని శివాలయంలో తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అత్తెన చంద్రశేఖర శర్మ మంత్రోచ్ఛారణల మధ్య పూజలు జరిగాయి. అర్ధరాత్రి లింగోద్భవం సందర్భంగా అభిషేకాలు చేశారు. ఆలయ ఇవో, సిబ్బంది ఏర్పాట్లు చేశారు. జనగామలోని త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మార్కండేయ కాలనీలోని శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు. పవర్‌హౌస్‌కాలనీలోని శివాలయంలో శివరాత్రి వేడుకలు నిర్వహించారు. జాగరణ పూజ సామగ్రి కొనుగోళ్ళతో ప్రధానచౌరస్తా కిక్కిరిసిపోయింది.



ఖని గోదావరి వద్ద ఉన్న శివలింగానికి భక్తుల అభిషేకం

జనగామలోని త్రిలింగ రాజరాజేశ్వరస్వామి ఆలయం, పవర్‌హౌస్‌కాలనీలోని కాశీవిశ్వేశ్వరాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్-మనాలీ దంపతులు, మినిమం వేజ్‌బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్ దంపతులు పూజలు చేశారు. అర్చకులు రుద్రభట్ల రమేష్‌శర్మ, వెంకటేశ్వరశర్మ మంత్రోచ్ఛారణల మధ్య అభిషేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరమశివుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నానన్నారు. జనగామలోని త్రిలింగ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేశా రు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆదేవుడిని వేడుకున్నానన్నారు. అన్నీ దేవాలయాల వద్ద లైటింగ్, బారికేట్లు తదితర ఏర్పాట్లు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేయించారు.

కోల్‌సిటీటౌన్: గోదావరిఖని కోదండ రామాలయం శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసి వేదికపై శివపార్వతుల కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. ఆలయం ఎదుట మైదానంలో ఏర్పాటు చేసిన ఈషా రూపులో వేసిన సెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మార్కండేయకాలనీ శివాలయంలో రాత్రి శివపార్వతుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు.

త్రిలింగేశ్వరునికి జలాభిషేకం

కళ్యాణ్‌నగర్: జనగామ త్రిలింగ రాజరాజేశ్వర విగ్రహానికి మహా శివరాత్రి సందర్భంగా వీహెచ్‌పీ నాయకుడు దువాసి తిరుపతి ఆధ్వర్యంలో గంగా, యమున, కావేరి, సరస్వతి, గోదావరి, భగీరథ, మందాకిని, అలకనంద, బ్రహ్మపుత్ర, ప్రాణహిత, షిప్ర నదుల నుంచి తీసుకువచ్చిన జలాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ పూజారి రమేష్ శర్మ నిర్వహించారు. కార్తీక్, మల్లికార్జున్, ఐలి శ్రీనివాస్, జువ్వాడి విజయ్ పాల్గొన్నారు.

ధర్మారం: మండలంలోని పలు ఆలయాల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారం, రచ్చపల్లిలోని శివాలయాలను దర్శించుకున్నారు. శివరాత్రి పండగ భక్తులకు అత్యంత ప్రీతిదాయకమైన పండగ అని, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నానన్నారు. గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, అశోద అజయ్, సోగాల తిరుపతి, కడారి హన్మయ్య, కుంట రాజు ఉన్నారు. నంది మేడారం అమరేశ్వర ఆలయం, రచ్చపల్లి శివాలయం, ధర్మారంలోని భక్త మార్కండేయ ఆలయంలో వేకువ జామునుంచే భక్తులు బారులు దీరారు.

సుల్తానాబాద్: పట్టణంలోని పాతబజారు శివాలయం, గుడిమిట్టపల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయాల్లో తెల్లవారుఝాము నుంచే భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. గుడిమిట్టపల్లి ఆలయంలో భక్తులు తరలి రావడంతో క్యూలైన్లు రాజీవ్ రహదారి వరకు చేరింది. నిర్వాహకులు ఆకుల రాములు, తోడేటి రాములు, సంజీవ్, రౌతు సూరి, పల్లె శ్రీనివాస్, శ్రీకాంత్, కృష్ణంరాజు, గెల్లు కుమార్, రాజ్‌కుమార్, శ్రీను, కందునూరి కుమార్ భక్తులకు ప్రసాదాలు, పండ్లు పంపిణీ చేశారు. పాతబజారు శివాలయంలో మధ్యాహ్నం శివపార్వతుల కల్యాణం ఘనంగా జరిగింది. ఆలయ చైర్మన్ అల్లెంకి సత్యనారాయణతోపాటు పలువురు పాల్గొన్నారు. జిల్లా గ్రంథాయల సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రతినిధులు లత, అన్నపూర్ణ, శివలీల సుజాత, రామిడి లత సారే మొక్కులు సమర్పించారు. గుడిమిట్టపల్లి ఆలయంలో సాయంత్రం జూనియర్ మిద్దె రాములు, తోడేటి రాములు ఆధ్వర్యంలో ఒగ్గు కథ, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

ఎలిగేడు: మండలంలోని రాములపల్లి, ర్యాకల్ దేవుపల్లి గ్రామాల పరిధిలోని నాగలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది శివపార్వతుల విగ్రహాలను గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చి ఎదురుకోళ్ళు చేపట్టారు. మధ్యాహ్నం స్వామి కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు నిర్వహించగా భక్తులు తిలకించారు. కల్యాణోత్సవంలో ఎలిగేడు, జూలపల్లి, సుల్తానాబాద్, చొప్పదండి, పెద్దపల్లి, గోదావరిఖని ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం న్విహించారు. ఎలిగేడులోని భవాని రామలింగేశ్వర స్వామి, దూళికట్ట శివాలయంలో సాయంత్రం శివపార్వ తుల కల్యాణం జరిగింది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



సుల్తానాబాద్ పాతబజారు శివాలయంలో శివ కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని జగత్ మహామనేశ్వర స్వామి ఆలయం, హరిహర దేవాలయం, శివాలయం, రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పాండవుల గుట్ట పైనున్న జగత్ మహా మునీశ్వర స్వామి ఆలయంలో హరికథ కాలక్షేపం నిర్వహించారు.

పాలకుర్తి: బుగ్గ రామలింగేశ్వర స్వామిని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులు సన్మానించారు. నియోజకవర్గం ప్రజలు పరమశివుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అయోధ్యసింగ్, మనాలి ఠాకూర్, కట్టెకోల వేణుగోపాల్‌రావు, సమ్మయ్య, మనోహర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు. జయ్యారం మార్కండేయ ఆలయం, వేమునూర్, పుట్నూర్ తదితర గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. భక్తులకు పండ్లు, అల్పాహారం, అన్నప్ర సాదాలను ఆలయ కమిటీలు ఏర్పాటు చేశాయి. బసంత్‌నగర్, రామగుండం, అంతర్గాం పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు వడుకాపూర్, పలు గ్రామాల్లో ప్రజలు మహాశివరాత్రి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు గోదావరి నది తీరాలకు తరలివెళ్లారు. జూలపల్లి రాజరాజేశ్వర స్వామి, వడుకాపూర్ శివాలయంలో మహాదేవుని కల్యాణం నిర్వహించారు. వేడుకలకు భక్తులు తరలివచ్చారు. వడుకాపూర్ శివాలయంలో గ్రామస్థుల సహకారంతో మహాదేవుని కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామపెద్దలు,ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ముత్తారం: మచ్చుపేట శివారులోని బగులగుట్టలో శివరాత్రి పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పుణ్యస్నానాలు ఆచరించారు. కాశీలో స్నానం చేసిన పుణ్యం ఇక్కడ చేస్తే వస్తుందనే ప్రచారం ఉంది. ఓడేడు, అడవి శ్రీరాంపూర్, ముత్తారం, పారుపల్లి, లక్కారం, మైదంబండ, పోతారం, కేశనపల్లి, రామగిరి మండలం బేగంపేట, సెంటినరీకాలనీ, ఆదివారం పేట, రాజాపూర్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అక్కడే ఉన్న పురాతన జోడు శివలింగాలను దర్శనం చేసుకున్నారు. పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు.

రామగిరి: కల్వచర్లలోని పురాతన శివాలయంలో శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. గంటవెంకటరమణరెడ్డి, రేండ్లశారద కుమారస్వామి, దేవ శ్రీనివాస్, తాటి రవీందర్‌గౌడ్, ఓదెలు, ఒడితల శ్రీనివాస్, రవీ, తాటి శ్రీనివాస్‌గౌడ్, మల్యాల మోహన్, రాజు గౌడ్, మారుతీ, బూన బాపన్న పాల్గొన్నారు. కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రభుత్వలీగల్ ఎఫైర్ సెక్రటరీ రెండ్ల తిరుపతి దంపతులు హాజ రయ్యారు. వేదపండితులు ఆయనకు పూర్ణకుం భంతో స్వాగతం పలికారు. ఆలయ కమిటీ వారిని సన్మానించారు.

ఓదెల: మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. పొత్కపల్లి భవాని సహిత మహాలింగేశ్వర, రాజగోపాల స్వామి, మడక ఉమామహేశ్వర స్వామి, కొలనూర్, గుంపుల రామభద్రాలయం, కనగర్తి శివాలయంలో శివనామ స్మరణ, పంచాక్షరి మంత్రోచ్ఛారణతో మార్మోగాయి. భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో సీపీ శ్రీనివాస్, పెద్దపల్లి సివిల్ కోర్టు జూనియర్ జడ్జి మంజుల, సుల్తానాబాద్ మేజిస్ట్రేట్ గణేష్, అడిషనల్ కలెక్టర్ వేణు, డీసీపీ చేతన, ఏసిపి గజ్జి కృష్ణ దర్శించుకున్నారు. ఆలయ నిర్మాణదాతలను దాత పుల్లూరి రాంబాబు సన్మానించారు. అలాగే ఆలయాల్లో జాగారం చేసే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, లింగోద్భవ కాలంలో గర్భగుడిలో శేషా లింగేశ్వరునికి బిల్వపత్రి సమర్పించారు. భక్తుల కాలక్షేపం కోసం గానలహరి, భజన మండలి కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకులు, ధూపం మఠం వీరభద్ర య్య, భవాని ప్రసాద్, పంచాక్షరయ్య, మల్లోజుల శ్రీనివాస్‌శర్మ, కందూరి శ్రీనివాసచార్యులు, మల్లో జుల సాయి శ్వేతన్ పాల్గొన్నారు. ఈవో సదయ్య, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

అంతర్గాం: అంతర్గాం మండల పరిధిగోలివాడ శివారు గోదావరి నదిలో మహా శివరాత్రి సందర్భంగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. మండల పరిధిలోని గ్రామాలతోపాటు బసంత్‌నగర్, పెద్దపల్లి, గోదావరిఖని ప్రాంతాల నుండి భక్తులు తరలిరావడంతో గోదావరి తీరం భక్తజన సంద్రమైంది. నదిలో స్నానం ఆచరించి గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించి నది ఒడ్డున సైకత లింగాలను ఏర్పాటు చేసి మొక్కులు తీర్చుకు న్నారు. అనంతరం అక్కడే ఉన్న శివాలయంలో పూజలు నిర్వహించారు. అంతర్గాం ఎస్ఐ వెం కటస్వామి ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. మండల పరిధి లోని రాయదండి చిలుకల రామేశ్వర ఆలయంలో, బుగ్గ గుట్టలోని బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ: శివరాత్రి పర్వదినోత్సవాన్ని కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజామునే పుణ్యస్నానాలు ఆచరించడానికి గోదావరితీరానికి తరలివెళ్ళారు. స్థానిక విశ్వకర్మ శివాలయం, మారేడుపాకలోని నాగుల మల్లికార్జున స్వామి దేవాలయాలకు భక్తులు దర్శించుకున్నారు. ఆలయాల్లో అర్చకులు శాస్త్రోక్తంగా శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. విశ్వకర్మ దేవాలయంలో శివపార్వతులతోపాటు వీరబ్రహ్మేంద్ర స్వామి వివాహం జరిపించారు.

మంథని: మంథని తీరంలోని గోదావరి నది స్నానాలు, శివాలయాల్లో అర్చనలు, అభిషేకాల కోసం భక్తులు పోటెత్తారు. భిక్షేశ్వరాలయం, ఓంకారేశ్వరాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ళ శ్రీనుబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి నది తీరానికి మంథని, కమాన్‌పూర్, ముత్తారం, రామగిరి, మల్హర్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తరలి వచ్చి పుణ్య స్నానమాచరించారు. నదిలో అవతలి వైపు నీళ్ళు ఉండటంతో భక్తులు ఇసుకలో నడుచుకుంటూ వెళ్ళి పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం నది తీరంలోని హనుమాన్, గౌత మేశ్వర, సీతారామాలయంతో పాటు పట్టణంలోని శ్రీలేశ్వరసిద్ధేశ్వర, లక్ష్మీనారాయణ స్వామి, సూరభాండేశ్వర స్వామి, రాజరాజేశ్వర స్వామి, శివనాగపురి ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. భిక్షేశ్వరాలయంలో స్వామివారికి ఏకాదశ మహన్యాసక రుద్రాభిషేకాన్ని వేద పండితులు నిర్వహించారు. అర్ధరాత్రి శివాలయాల్లో నిశిపూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పుణ్యస్నానాల కోసం భక్తులు తరలిరావడంతో గోదావరినదికి వెళ్ళే దారిలో ట్రాఫిక్ జామ్ అయింది. కారులు, ఆటోలను చర్చి వద్దనే పోలీ సులు నిలిపి వేసినప్పటికి ద్విచక్ర వాహనాలు భారీగా తరలిరావడంతో ఎస్ఎల్‌బీ గార్డెన్స్ నుంచి గోదావరినది సమీపం వరకు ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు, భక్తులు క్లియర్ చేశారు. కొందరు సూరబండేశ్వరస్వామి దారి వెంట గోదావరినది తీరానికి ద్విచక్ర వాహనాల్లో తరలి వెళ్ళారు.

ఓంకారేశ్వర, శ్రీలేశ్వర-సిద్ధేశ్వరాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై శివ పార్వతుల కల్యాణాన్ని వేద పండితులు విజయ్‌కు మార్ ఆధ్వర్యంలో రాత్రి వైభవంగా నిర్వహిం చారు. కల్యాణ దాతలుగా అమ్మవారి తరుపున దుద్దిళ్ళ దుర్గ-మారుతి, స్వామి వారి తరుపున లోకే సతిదేవీ-సుధాకర్‌రావు, నిర్వహణ కర్తలుగా కొమురవెళ్ళి సునీత-విజయ్‌కుమార్ దంపతులు వ్యవహరించారు. శ్రీలేశ్వర-సిద్ధేశ్వరాలయంలో స్వామి-అమ్మవారి కల్యాణానికి వచ్చి భక్తులకు ఇబ్బందులు కల్గకుండా లోకే రాధాకిషన్ రావు, కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు.



ఖని ప్రధాన చౌరస్తాలో పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు

అందరూ బాగుండాలని కోరుకున్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

మంథని, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర, మంథని నియోజకవర్గ ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు బుధవారం వీడియో సందేశాన్ని, ప్రకటనను విడుదల చేశారు. ప్రజలంతా బాగుండాలని, అందరు సుఖ సంతోషాలతో గడపాలని మహాశివరాత్రి సందర్భంగా భగవంతుడిని ప్రార్ధించినట్లు తెలిపారు. ప్రజలంతా వారి కుటుంబ సభ్యులతో పండగను సంతోషంగా జరుపుకోవాలని అకాంక్షించారు.

భక్తులకు యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు, కాంగ్రెస్ నేతలు భక్తులకు పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు పాలు పంపిణీ చేశారు.

మంథని రూరల్: మండలంలోని ఖానాపూర్ శివారులోని రుద్రపాద వద్ద వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గోదావరినదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. తీరంలో గణపతి, శివ, పార్వతులతో పాటు ఇతర దేవతా విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఖానాపూర్‌లోని రుద్రేశ్వర క్షేత్రంలో శివపార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గాజులపల్లి సంతాన నాగేంద్రస్వామి, సిరిపురం మిట్ట మల్లన్న దేవాలయం, ఆరెందలోని బాల విశ్వనాథ స్వామి దేవాలయాల్లో, గుంజపడుగులోని పలు దేవాయాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.



జనగామ శివాలయంలో పూజలు చేస్తున్న ఎంపీ వంశీకృష్ణ



ధర్మారంలో పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



వడుకాపూర్ శివపార్వతుల కల్యాణం



సుల్తానాబాద్‌లో కల్యాణోత్సవానికి సారె తీసుకొస్తున్న మహిళలు



జనగామ శివాలయంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ దంపతులు, జనక్‌ప్రసాద్ దంపతుల పూజలు

గుర్తింపు సంఘంతో ఆర్‌జీ-1 యాజమాన్యం సమావేశం

సింగరేణి సమాచారం

గోదావరిఖని, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఆర్‌జీ-1 యాజమాన్యం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రతినిధులతో బుధవారం ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్ అధ్యక్షతన ఏరియా స్థాయి స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యపై చర్చించారు. జీడీకే వన్ ఇన్‌క్లైన్‌లో సర్ఫేస్ నుంచి అండర్ గ్రౌండ్‌లోకి ఫోన్ సౌకర్యం కల్పించాలన్నారు. టిండాల్ యాక్టింగ్ చేస్తున్న జనరల్ మజ్దూర్ కార్మికులకు యాక్టింగ్ భత్యంతోపాటు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. జీడీకే 11ఇంక్లైన్‌లో నాణ్యమైన బిట్లు, రాడ్స్ ఇవ్వాలన్నారు. జీడీకే 11ఇంక్లైన్‌పై 24 గంటలు అంబులెన్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏరియా హాస్పిటల్‌లో కార్పొరేట్ హాస్పిటల్ టారీఫ్‌తో కూడిన మందులు ఇవ్వాలన్నారు. సివిల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఇన్‌టేక్ వెల్‌తో పాటు అన్ని ఏరియాల్లో ఉన్న వాటర్ ట్యాంకుల వద్ద లైటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. గాంధీనగర్‌లో ప్లాంటు, తిలక్‌నగర్‌లలో ఆర్‌ఓ ప్లాంట్‌లు పనిచేయడం లేదని, దీని వల్ల కార్మిక కుటుంబాలు తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనగామలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాంట్రాక్టు కార్మికులు అత్యవసర సమయాల్లో విధులకు హాజరు కాకుంటే వారికి నాగా పేరుతో పెనాల్టీ విధిస్తున్నారని, పెనాల్టీ రద్దు చేయాలన్నారు. ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సెంట్రల్ సెక్రటరి స్వామి, రంగు శ్రీనివాస్, ఎస్‌ఓటూ జీఎం గోపాల్ సింగ్, డీజీఎం(పర్సనల్) కిరణ్ బాబు, అధికారులు చంద్ర శేఖర్, కిరణ్ రాజ్ కుమార్, జితేందర్ సింగ్, వర ప్రసాద్, రమేష్, రవీందర్ రెడ్డి, విరా రెడ్డి, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, ఏఐటీయూసీ నాయకులు మాదన మహేష్, వెంకటరెడ్డి, మల్లిఖార్జున్, మిట్ట శంకరయ్య పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ: కాలనీ వెంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల కరపత్రాలను బుధవారం జీఎం బండి వెంకటయ్య ఆవిష్కరించారు. మార్చి 9 నుంచి 14 వరకు బ్రహోత్సవాలు జరగనున్నాయి. బ్రహోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని జీఎం సివిల్ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు జగన్నాథాచార్యులు, ఎస్వోటూ జీఎం రాముడుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

చేరికలపై ఐఎన్‌టీయూసీ తప్పుడు ప్రచారం

యైటింక్లయిన్‌కాలనీ: తమ యూనియన్‌లో చేరుతున్నారంటూ ఆర్జీ-2 ఐఎన్‌టీయూసీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నట్టు టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు మామిడి తిరుపతి, హరిప్రసాద్‌లు ప్రకటనలో పేర్కొన్నారు. ఓసీపీ-3కి చెందిన నాగేశ్వర్ అనే కార్మికుడు 2023 గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో టీబీజీకేఎస్‌ను వీడినట్టు తెలిపారు. యూనియన్‌కు సంబంధం లేని నాయకుడిని టీబీజీకేఎస్‌కు చెందిన వాడిగా ప్రచారం చేసి ఐఎన్‌టీయూసీలో చేర్చుకోవడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని తెలిపారు. తిరుపతి, హరిప్రసాద్‌లు తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కాల్వశ్రీరాంపూర్ ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. గంగారంలో మూడు మండలాల స్థాయి ఎమ్మెల్యే క్రికెట్ కప్పు పోటీలు జరుగగా బుధవారం ఓదెల మండలం నాంసానిపల్లి, గంగారం గ్రామానికి చెందిన రెండు టీములు ఫైనల్లో తలపడగా గంగారం జట్టు గెలిచింది. గంగారం టీంకు రూ.పదివేల నగదు, కప్, రన్నర్ జట్టుకు రూ. వేలతోపాటు కప్ ను అందజేశారు. మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సదయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, నాయకులు రఘు, మేడి అశోక్, బద్రి, ఎండి రహీం ఖాన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ముత్తారం, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంపీడీవో సురేష్, తెలిపారు. తహసీల్దార్ మధుసుదన్ రెడ్డి, ఎస్సై నరేష్‌లతోపాటు ప్రత్యేక అధికారి కేంద్రాలను పరిశీలించారు.

కాల్వశ్రీరాంపూర్: ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తహసీల్దార్ జగదీశ్వరరావు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కేంద్రాలను జాయింట్ కలెక్టర్ దాసరి వేణు, సీఐ సుబ్బారెడ్డిలు పరిశీలించారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ కోరారు.

ధర్మారం: ఎమ్మెల్సీ ఎన్నికలకు తహసీల్దార్ వకీల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఎస్ఐ శీలం లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ సురేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య సిబ్బంది పాల్గొంటున్నారు.